RBI/2016-17/128

DCM (Plg). No. 1268/10.27.00/2016-17 నవంబర్ 12, 2016

ద ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ప్రభుత్వ రంగ బ్యాంకులు/ప్రైవేట్ రంగ బ్యాంకులు/ విదేశీ బ్యాంకులు/

స్థానిక గ్రామీణ బ్యాంకులు/ సహకార బ్యాంకులు

డియర్ సర్,

**ప్రస్తుత రూ.500 మరియు రూ.1000 బ్యాంకు నోట్ల చట్టబద్ధ చలామణి లక్షణం రద్దు - నివేదన మరియు పర్యవేక్షణ - కౌంటర్ లు/ఏటీఎంల ద్వారా జారీ చేసే నోట్ల సమాచారం**

దయచేసి ప్రస్తుత రూ.500 మరియు రూ.1000 బ్యాంకు నోట్ల చట్టబద్ధ చలామణి లక్షణం రద్దు - నివేదన మరియు పర్యవేక్షణ అంశానికి సంబంధించి మేము నవంబర్ 11, 2016న జారీ చేసిన సర్క్యులర్ నెం. DCM (Plg) No.1264/10.27.00/2016-17 ను గమనించండి.

2. పై సూచనలకు కొనసాగింపుగా బ్యాంకులు కౌంటర్ లు మరియు ఏటీఎంల ద్వారా జరిగే నగదు చెల్లింపుల వివరాలను సమర్పించాలని నిర్ణయించడమైనది. తదనుగుణంగా, Annex 6Aను సవరించడం (జతపరిచాం) జరిగింది. మీరు సమర్పించే డాటాను మా వైపు నుంచి సంకలనం చేయడానికి ఆ డాటాను నవంబర్ 13, 2016 నుండి Annex 6A తో పాటు జత పరిచిన ఎక్సెల్ ఫైలులో కూడా పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాము. దయచేసి రోజువారీ నివేదికలను మెయిల్ చేయాలని గుర్తించండి.

మీ విశ్వసనీయులు,

(విజయ్ కుమార్)

చీఫ్ జనరల్ మేనేజర్

Encl: పైన పేర్కొన్నవి

**Annex 6A - రివైజ్డ్**

**రూ.500, రూ.1000 విలువ కలిగిన SBNలు మరియు అకౌంట్‌ల ద్వారా (కౌంటర్లు మరియు ఏటీఎంలు) నగదు విత్ డ్రాల స్వీకరణ గురించి RBI, DCM, సెంట్రల్ ఆఫీస్ కు ఈమెయిల్ పంపాల్సిన రోజువారీ నివేదిక ఫార్మాట్**

బ్యాంకు పేరు: ..............................

లావాదేవీలు జరిగిన తేదీ....................

స్వీకరించిన SBNలు/జారీ చేసిన బ్యాంకునోట్ల వివరాలు .............

| **వివరాలు** | **రూ.500(సంఖ్యలలో)** | **రూ.1000 (సంఖ్యలలో)** | **మొత్తం విలువ రూ.లలో** |
|---|---|---|---|
| నగదు రూపంలో మార్పిడి చేసిన SBNలు | | | |
| అకౌంట్‌లో డిపాజిట్ చేసిన SBNలు | | | |
| మొత్తం | | | |
| గుర్తించిన నకిలీ నోటు/ట్లు | | | |
| కౌంటర్ల ద్వారా కస్టమర్లకు చెల్లించిన నగదు (SBNల మార్పిడి కాకుండా) | రూ. | | |
| ఏటీఎంలు/ఇతర మెషీన్ల ద్వారా చెల్లించిన నగదు | రూ. | | |